కథానిక

# నేను చేసింది న్యాయమేనా?



తండ్రి మాటలకు ఖిన్నుడయినట్లు చూసాడు రాఘవ. అతనికి తండ్రి మనసులో అంతరార్థం అర్థంకాలేదు. అయోమయంగా ఆపక్కనే కూర్చున్న తమ్ముడు శ్రీపాదు వంక చూసాడు.

శ్రీపాదీ కూడా అదే స్థితిలో వున్నట్లు కనిపించాడు.

తలతిప్పి యింకో పక్క కూర్చున్న చెల్లెలు లావణ్య వంక చూసాడు. అదే సమయంలో లావణ్య కూడా అన్నగారి వంక చూసింది భావరహితంగా.

తండ్రి కూర్చున్న పడక్కుర్చీకి కొంచెం ఎడంగా కూర్చుని సన్నజాజిపువ్వులు పళ్ళెం నిండుగా పోసుకొని, మాలకడుతున్న తల్లివంక చూసాడు. పువ్వులు మాలకట్టడమే తన జీవిత ధ్యేయమన్నట్లు, చూపులు తదేకంగా కడుతున్న మాలవేపే వుండగా కొడుకు వేపు చూడలేదు సత్యవతి.

రాఘవ అనిర్ఘాంతత నుంచి తేరుకొన్నాడు. అతడు అందరి వంక ఒకసారి అసహనంగా చూసాడు.

తండ్రి రిటైరయిన మూడు నెలల తర్వాత వచ్చిన పెద్ద పండుగ. తండ్రి అందరిని రమ్మనమని, యిల్లు పండుగకు కొడుకులు కోడళ్ళు, కూతురు అల్లుడితో, మనవలు, మనవరాళ్ళతో సరదాగా, సంతోషంగా గడువుదామని రాయడంవల్ల, అందరూ వచ్చారు, ఒక్క అల్లుడు తప్ప. అతనికి ఆఫీసులో సెలవు దొరకక రాలేపోయాడు.

అనుకున్నట్లుగానే పండుగ అందరితోనూ సరదాగా గడిపారు పావనరావుగారు దంపతులు.

మరునటి రోజే రాఘవ, శ్రీపాదీ కూడా తిరుగు ప్రయాణం పెట్టుకొన్నారు. లావణ్య మరో నాలుగు రోజులుండి వెళదామనుకుంటూంది.

ఆ రోజు మధ్యాహ్నం భోజనాలు, పడకలు, లేవడాలు అయి, కాఫీలు సేవించడం అయ్యాక అందరూ హాల్లో కూర్చుని మాటల్లో పడ్డారు. కబుర్ల మధ్యలో పావనరావుగారు చెప్పిన విషయాలు రాఘవని భిన్నుడని చేసాయి.

తండ్రి రిటైరయారు కాబట్టి యికముందు తల్లి తండ్రిలిద్దరూ అన్నదమ్ములిద్దరి దగ్గర చెరో కొన్నేసి రోజులుంటారని అనుకున్నాడు. తండ్రి చాలా మంచి ఉద్యోగంలోనే వుండడం వల్ల తమ చదువులకి సంధ్యలకి ఎక్కువ అప్పులు చేయలేదు. అలాగే లావణ్య పెళ్ళికి కూడా ఎక్కడా..చివరికి కొడుకుల నుంచి కూడా ఒక్క పైసా ఆశించకుండా ఎంతో వైభవంగా చేసారు. పెద్ద కొడుకు ఇంజనీరుగాను, రెండో కొడుకు ఒక బ్యాంక్ ఆఫీసర్‌గానూ జీవితాల్లో బాగా సెటిలయ్యారు. అందువల్ల ఆర్థికంగా ఏరకంగా ఎవరూ అంత యిబ్బందులు పడడంలేదనే చెప్పాలి.

పావనరావుగారు మూడేళ్ళ క్రితమే నాలుగు గదులు గల స్వంత యింట్లోకి వైభవంగా గృహప్రవేశం పూర్తిచేసుకొని, జీవితాన్ని ఆశించినంత ఆనందంగానే గడుపుతున్నారు. ఎక్కడా లోన్లు అంటూ లేకపోవడం వల్ల రిటైరయినాక రావలసిన సొమ్మంతా కూడా చేతికి వచ్చింది. యిప్పుడా విషయం మాట్లాడాలనే అంధరూ హాల్లోకి చేరారు.

మాటల మధ్యలో పావనరావుగారు రాఘవా? యివాళ అందరూ ఇక్కడే వున్నారు కాబట్టి, నా మనసులో విషయం చెప్పదల్చుకున్నాను. ఆ మధ్య నేను రిటైరయినానని తెలియగానే మీరిద్దరూ, అమ్మని, నన్నూ మీ దగ్గరకు వచ్చేయమని రాసారు, ఎంతో ఆప్యాయంగా, చాలా సంతోషం. కాని, మీ అమ్మ నేనూ ఏమనుకుంటున్నామంటే, "అంటూ ఆగి మీసం సవరించుకుంటూ భార్య వంక చూస్తూ" సత్యవతీ! చెప్పమంటావా? అనడిగారు.

సత్యవతి మౌనంగా తలాడించింది.

చూడు రాఘవా! మీ అందరూ మీ ఉద్యోగాల కోసం తలో వూరు వెళ్ళిపోయారు. లావణ్య పెళ్ళయి అత్తారింటికి వెళ్ళిపోయాక దాదాపు ఏడెనిమిదేళ్ళుగా మీ అమ్మ, నేను ఇద్దరం ఒంటరిగా జీవితం గడుపుతూ వస్తున్నాం. ఏదో అప్పుడప్పుడు మీరు ఇలా వచ్చి చూసి వెళ్ళడం, మాకు తోచినప్పుడు మీ ఊరు వచ్చి మీ ఇళ్ళల్లో నాలుగైదు రోజులుండి, మనవలతో కాలక్షేపం చేసి రావడం మాకు బాగుంది. అందుకని ఇకముందు కూడా మేము యిక్కడే వుండి, మిగిలిన జీవితాన్ని గడపాలని అనుకుంటున్నాము...! పావనరావుగారి మాటలు పూర్తికాకుండానే, రాఘవ అడ్డుకున్నాడు.

'అదేమిటి నాన్నా! యిన్నాళ్ళూ మీరు ఉద్యోగంలో వున్నారు కదాని మేము ఎక్కువ బలవంతం

# గురజాడవీధి

చేయలేదు. యిప్పుడు రిటైరయినాక కూడా యిక్కడుండడమేమిటి? యింకా ఈ వయసులో యిక్కడుండి యిబ్బంది పడడం ఏమిటి?' అన్నాడు అసహనంగా.

అతని అసహనం వెనకాల కారణాల వేరు. రాఘవ భార్య నళిని ఎమ్.ఎ. ప్యాసయి కూడా పిల్లలని చూసుకుంటూ ఇంట్లో వుండిపోవాల్సి వస్తోంది. ఈ రోజుల్లో స్కూలు ఫైనలు ప్యాసయిన ఆడవాళ్ళు కూడా యింట్లో కూర్చుని వంటింటి కంకితం కాకుండా ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటున్నారు. పెళ్ళవగానే పిల్లలు కలగడంతో వాళ్ళని చూసుకోవలసి రావడంతో నళిని ఉద్యోగం వేయలేకపోతున్నానని నిత్యం బాధపడుతుంది. తండ్రి రిటైరయ్యారు కాబట్టి తల్లిదండ్రులిద్దరూ వచ్చి తమదగ్గరుంటే యిల్లు పిల్లలని చూసుకుంటూ వుంటే నళిని ఉద్యోగంలో చేరవచ్చు. అదీగాక. క్రితం సంవత్సరం తను తన దగ్గరున్న డబ్బుతో ఇంటి స్థలం ఒకటి కొన్నాడు. తండ్రి రిటైరయినాక వచ్చిన డబ్బు తీసుకొని యిల్లు కట్టడం మొదలు పెట్టాలని అనుకుంటున్నాడు. తండ్రి రిటైరయినా పెన్షన్ వస్తుంది. అదీగాక తల్లిదండ్రులిద్దరూ తనదగ్గరకు వచ్చి వుంటే, వేరేవాళ్ళకు ఖర్చులు మాత్రం ఏముంటాయి అని అనుకుంటూంటే, తండ్రి ఆలోచనలు అతని ఆశలని తలక్రిందులు చేసేటట్లున్నాయి.

రాఘవ మాటలకి యిబ్బంది పడడానికేముంది? భగవంతుని దయవల్ల నా ఆరోగ్యం, మీ అమ్మ ఆరోగ్యం బాగానే వున్నాయి. ఏదో జరిగినన్నాళ్ళు యిలా జరిగిపోనీండి అన్నారు పావనరావుగారు.

'అమ్మా! నువ్వేం మాట్లాడవేమిటి?' అనడిగాడు శ్రీపాదు.

"సత్యవతి పూల మాలకడుతూనే, తలెత్తకుండానే జవాబిచ్చింది, మాట్లాడడానికేముందిరా? మీ నాన్నగారి అభిప్రాయం అది. ఆయనన్నది నిజమేకదా! అప్పుడే గత ఏడెనిమిదేళ్ళుగా యిలా అలవాటుపడ్డాం. మీ అందరి మీదా మా భారం యిప్పటినుంచి మోపి, మిమ్మల్ని యిబ్బంది పెట్టడం కంటే, కాలు చెయ్యీ బాగా వున్నంతకాలం యిలా జరగనీండి. చివరి రోజులెలాగూ తప్పదుకదా!"

> **"బాంధవ్యాలు పెంచుకోవడం వల్ల మిగిలేది దుఃఖమా?"**

శ్రీపాదు మాట్లాడలేకపోయాడు ఒక్క క్షణం. అతనికుండె యిబ్బందులు అతనికున్నాయి. అతని భార్య వినీల కూడా జాబ్ చేస్తూంది. పెళ్ళయిన వెంటనే పిల్లలు కలిగితే చూసుకోవడం కూడా కష్టమని నాలుగేళ్ళు సంతానం కలుగకుండా పోస్టుపోన్ చేసుకున్నారు. అలా సంవత్సరాలు గడిచినకొద్దీ, వయసు పెరిగిపోయి, అవి మరిన్ని సమస్యలు సృష్టిస్తాయోమోని, రెండేళ్ళ క్రితం ఓ పాపకు జన్మనిచ్చారు. యిప్పుడు పాపని రోజూ ఆఫీసుకు వెళ్ళేముందు క్రష్ లో వదిలేసి వెళ్ళడం...వచ్చేటప్పుడు తెచ్చుకోవడం. ఏమిటో పాప అంత ఆరోగ్యంగా వుండడంలేదు. వినీలకు, తనకు ఆదొక బెంగ. వినీల తల్లితండ్రులకు యింకా పెళ్ళి కావల్సిన ఆడపిల్లలుండడం, ఆయన యింకా సర్వీసులో వుండడం ఎవరూ వచ్చి తమ దగ్గరుండడానికి, పాపను చూసుకోడానికి వీలవడంలేదు. తండ్రి రిటైరయిపోయారు కాబట్టి, తల్లినీ తండ్రినీ తన దగ్గరకే రమ్మనమని అప్పుడే రాసారు. వాళ్ళిద్దరూ వచ్చి యింట్లో వుంటే పాప విషయంలో యింక సమస్య వుండదు అనుకున్నారు వినీల, తను. అదీగాక ఏడాది క్రితం బ్యాంక్‌లో లోను తీసుకొని కారు కొన్నాడు. ఆ లోను తీర్చాలి. అదీగాక ఒకటి నాలుగ్గదుల చిన్న ఫ్లాట్ ఒకటి కొనుక్కోవాలని ప్లాను. అందుకు తండ్రి రిటైరయినాక వచ్చే డబ్బు వినియోగించుకోవాలని తండ్రినడిగి ఆలోచిస్తున్నాడు. యిప్పుడు తల్లిదండ్రుల ధోరణి చూస్తే ఏ ఆశా నెరవేరేలా లేదు.

లావణ్య ఏమీ ఆలోచించలేకపోతుంది. తండ్రి ఒక విధంగా తనకు కావల్సినవన్నీ చక్కగా మర్చాడు. జీవితంలో దేనికీ లోటు లేదు తనకు. అడిగినవి, అడగనివి కూడా తనకు సమకూర్చి సమాజంలో ఒక ఉన్నత స్థితిలో నిల్పారు. అటువంటి తల్లి తండ్రుల నుంచి యింకా ఏమైనా ఆశించడం అంటూవుంటే అది అన్యాయమవుతుంది! కాని, రిటైరయినాక కూడా, ఈ వయసులో తల్లితండ్రులిద్దరూ ఒంటరిగా వుంటామనడం ఎంతవరకు సమంజసం. గబుక్కున ఏ అనారోగ్యాలైనా కలిగితే ఎవరు వస్తారు? ఎవరు చూస్తారు? అదే అంది పైకి.



– శ్రీమతి తురగా జయశ్యామల

"అది కాదమ్మా! మీరు ఆలోచించండి. అన్నయ్యలు చెప్పేది కూడా నిజమేకదా! ఏ అనారోగ్యాలయినా కలిగి, ఏ అర్ధరాత్రి అయినా అవసరమొస్తే ఎవరున్నారు చెప్పు! మీ యిద్దరూ యిక్కడ యిలా ఒంటరిగా వుంటే, మీ గురించే ఆలోచిస్తుండే మాకు మాత్రం మనశ్శాంతిగా వుంటుందా? ఈ యిల్లు అద్దెకిచ్చేసి మీరు రాఘవన్నయ్య దగ్గరకు గాని, శ్రీపాద అన్నయ్య దగ్గరకు గాని వెళితే బావుంటుంది?"

'మా గురించి మీకు అలా అనిపించడం సహజం తల్లీ! పావనరావుగారన్నారు, కూతురి మాటలకు సమాధానం. కాని, నేను అలా నిర్ణయించుకున్నాను. మీ దగ్గరికి రాక ఎక్కడికి వెళతాం? యిన్నాళ్ళు ఉద్యోగ భారంతో అలసినట్లుంది నామనసు కొన్నాళ్ళు యిలా విశ్రాంతిగా, ఒంటరిగా కాలం గడపాలని వుంది. ఎప్పుడు రావాలనుకుంటే అప్పుడే వస్తాం! యిందులో యింతగా ఆలోచించుకోవాల్సింది, మీరందరూ మరోలా ఆలోచించి బాధపడవలసిన విషయం ఏమీ లేదిందులో!'

తండ్రి ఒక నిర్ణయానికి వస్తే అది మార్చుకోవడం చాలా అసాధ్యమని రాఘవకు బుద్ధి ఎరిగున్నప్పటి నుండి అనుభవమే. సరే! మీ యిష్టం మీలాగానే మా అందరికి దూరంగా గడపాలనుకున్నప్పుడు, అలా గట్టిగా నిర్ణయించుకున్నప్పుడు యింక మేము చేసేదేముంది, చెప్పేదేముంది! అన్నాడు నిష్ఠూరంగా.

"నువ్వు అలా నిష్ఠూరంగా మాట్లాడవలసిన అవసరమూ లేదు. కాలానుగుణంగా మనమూ నడుచుకోకతప్పదు. మీకు యింకో విషయం కూడా చెప్పదల్చుకున్నాను యిప్పుడే! రిటైరయినాక నాకు రావాల్సిన సొమ్ము దాదాపు నాలుగు లక్షలు చేతికొచ్చింది. అందులో మీ ఇద్దరికి చెరో ఒక యాభయి వేలు, ఈ రోజుల్లో ఆడపిల్లలు మగపిల్లలతో సమానమే కాబట్టి లావణ్యకు ఒక యాభయి వేలు ఇద్దామనుకుంటున్నాను. ఒక యాభైవేలతో ఈ ఇంటికి చిన్నాచితక రిపేర్లున్నాయి.



డాక్టర్‌గారూ, నాకేదో జబ్బు వచ్చిందండి. మీరే నయం చేయాలి.

డాక్టర్: ఏమయ్యిందయ్యా నీకు, అసలు సంగతి చెప్పు

ఒక భర్త: నా భార్య పెండ్లయిన క్రొత్తలో సౌందర్యలాగా బాగా కనబడేది. ఇప్పుడేమో సూర్యకాంతంలాగా కనబడుతోంది.

డాక్టర్: ఓ అదా సంగతి... ఈ విషయంలో ఎవ్వరికైనా అలాగే వుంటుంది. నాకూ అంతేనయ్యా.

–ముద్దా రమణమూర్తి

వేయించాలి. మిగతా రెండు లక్షలు బ్యాంక్‌లో ఫిక్స్‌డ్‌లో వేసి దానిమీద వచ్చే వడ్డీతోను, నాకొచ్చే పెన్షన్‌తోను మాకు రోజువారీగా యిబ్బంది లేకుండానే జరిగిపోతుంది. మా ఖర్చులకు మిమ్మల్ని కూడా ఇబ్బంది పెట్టవలసిన అవసరం వుండదు..! అంటూ ఆగి రాఘవ ముఖంలోకి చూసారు.

రాఘవ ముఖం అప్రసన్నంగా వుంది. నొసలు చిరాకుగా ముడివడివున్నాయి. తను చెప్పినదేదీ రాఘవకు రుచించలేదు అని అర్ధమయింది పావనరావుగారికి. శ్రీపాదు వంక చూసారు. అతని ముఖంలోని భావాలు కనబడకుండా ముఖం దించుకుని కూర్చున్నాడు.

రెండు మూడు క్షణాల వరకు ఎవరూ మాట్లాడకపోవడంతో తిరిగి ఆ పెళ్ళి పేరంటం చేసిన తల్లితండ్రులకు ఈరోజున పిల్లల నుంచి ఆ తల్లితండ్రులకు దక్కుతున్న గౌరవం ఏమిటి? మర్యాద ఏమిటి? అభిమానం అనురాగం ఏమిటి? రెక్కలొచ్చాక, ఆ రెక్కలిచ్చిన తల్లితండ్రులనే కాదని నిర్లక్ష్యం చేసిపోతున్నారు? లేకపోతే, ఆ ముసలి తల్లితండ్రులని, అమ్మా నాన్నలని చెప్పకోడానికి కూడా సిగ్గుపడి, యింట్లో పనివాళ్ళలా, పనికిరాని సామాన్లలా చూస్తున్నారు! అందుకని దూరం ఆలోచించి ఇటువంటి నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదంటారా? పావనరావుగారి కంఠంలో ఆవేదన, ఆవేశం రెండూ మిళితమై వున్నాయి.

"అదేమిటి? నాన్నా! అలా అంటారు! మీకెందుకొచ్చిందా ఆలోచన. ఎప్పుడయినా మిమ్మల్ని అగౌరవంగా చూసామా? మీ మాట కాదన్నామా? మిమ్మల్ని నిర్లక్ష్యం చేశామా?" శ్రీపాదు గట్టిగా అడిగాడు.

"లేదు, నాయనా! లేదు. మీరలా చేసారని, చేస్తారని నేనడంలేదు. కాని, లోకం తీరుచూస్తుంటే మా భయాలు మాకుండడం సహజమేకదా?" పావనరావుగారి మాటకు అడ్డువచ్చాడు రాఘవ.

"అంటే, మీ కడుపున పట్టిన పిల్లలం....మమ్మల్నే మీరు నమ్మడంలేదన్నమాట!"

"మనిషి బలహీనతల్లో...అన్నిటికన్నా పెద్దది...మొట్టమొదటి బలహీనత పిల్లల్ని నమ్మడమే అని, నా అనుభవం నాకు చెబుతుంది రాఘవా! అలా గని అందరి విషయంలోనూ అలాగే జరుగుతుందని కాదు. రెక్కలొచ్చిన పిల్లలు ఎవరి స్వార్థం వారు చూసుకుంటూ, ఎగిరిపోతుంటే, తల్లితండ్రులు మాత్రం వారి స్వార్థం వారు చూసుకోకూడదా?"

"అయివుండవచ్చు, నాన్నా! కాని, మేము అంత స్వార్థపరులమా?"

"కాదు...మనుషులు స్వతహాగా ఎవరూ చెడ్డవాళ్ళుకారు బాబా! పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు మనుషుల నైజాల్ని ఎన్నోరకాలుగా మారుస్తుంది. మనుష్యుల మధ్య ప్రేమాభిమానాల్ని, ఆపేక్షలని ఎక్కువ చేయవచ్చు. అసలు లేకుండా చేయవచ్చు. నా పరిధిలో నాకు తటస్థపడిన తెల్సిన వాళ్ళు, స్నేహితులు కొంతమంది జీవితాలను చూసి నేనీ నిర్ణయం చేసాను. తల్లితండ్రులయినా, పిల్లలయినా ఒకరిమీద ఒకరు ఆధారపడకుండా, చేతనయినంతవరకు, జరిగినంతవరకు దూరంగా వుండి అభిమానాలు, ఆపేక్షలు, గౌరవం మిగుల్చుకోవడం మంచిది...!" చెబుతూ చెబుతూ ఆపేసారు పావనరావుగారు.

ఒక్క క్షణం ఎవరూ ఏమీ మాట్లాడలేకపోయారు.

సత్యవతి మాల కట్టడం పూర్తిచేసి, మాల పళ్ళెంలో పెట్టి లోపల పెట్టడానికి లేచివెళ్ళారు.

అప్పటికి కోడళ్ళిద్దరూ పెరటి గుమ్మంలో చేరి ఏవో కబుర్లు చెప్పకుంటున్న వాళ్ళల్లా, అత్తగారిని చూసి కబుర్లు ఆపేసారు.

పిల్లలందరూ పెరట్లో తులసి కోటచుట్టూ పరు



గులు పెడుతూ ఆడుకుంటున్నాయి.

'లావణ్యా, కొంచెం కాఫీ కావాలి. తెచ్చి పెట్టమ్మా!' పావనరావుగారు కుర్చీలో వెనక్కి వాలి పడుకుంటూ అడిగారు.

'అలాగే నాన్నా!' అంటూ లేచివెళ్ళింది లావణ్య.

రాఘవకి తండ్రితో ఏదో యింకా మాట్లాడాలని వుంది. కాని, ఎలా మాట్లాడాలో ఏం మాట్లాడాలో అర్థం గావటంలేదు. శ్రీపాదు వంక చూసాడు. శ్రీపాదు అదే సందిగ్ధంలో వున్నట్లుగా అన్నాడు.

"నాన్నగారూ! మీ నిర్ణయం మెచ్చుకోతగిందే! కాని, తల్లితండ్రులు పిల్లల అవసరాలని, యిబ్బందులని గుర్తించకపోతే ఎలా? పిల్లలతో బాటు తల్లిదండ్రులు కూడా స్వార్థపరులు కావాలా?" రాఘవ స్వరంలో తీవ్రత వుంది.

కళ్ళు మూసుకొని పడుకొన్న పావనరావుగారు ఆ మాటకు చటుక్కునలేచి కూర్చున్నారు. ఎందుకు కాకూడదో చెప్ప రాఘవా? తల్లితండ్రులు పిల్లలకు జన్మనిచ్చి, ఎన్నో కష్టనష్టాలకోర్చి, ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను వృద్ధిలోకి తెస్తే, రెక్కలు రాగానే తమ స్వార్థంతో ఎగిరిపోతున్నారు. ఏ కొందరో తల్లిదండ్రులను దగ్గర పెట్టుకొన్నా, వారిని తల్లిదండ్రులుగా అందరికీ పరిచయం చేయలేరు. వాళ్ళింట్లో పని మనుషులుగా, వాళ్ళ పిల్లలకు ఆయాలుగా చేస్తున్నారు. నిజం కాదంటావా?

"అయివుండవచ్చు. కాని, అందరిని ఒకే గాటన కట్టడం బాగాలేదు నాన్నా!"

"మిమ్మల్ని నేను అలా అనుకోవడంలేదు రాఘవా! ఆ మాట మొదటే చెప్పాను. కీడెంచి మేలెంచమని సామెత. అంతే. సాధ్యమైనంతవరకు మనమధ్య అభిమానం, ఆత్మీయత యిప్పుడు ఇట్లుగానే ముందుకూడా వుండాలని నా కోరిక...ఆ కోరికె ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక వున్నది. అంతకు మించి మరేం లేదు. మీరు చిన్నబుచ్చుకోవాల్సిన అవసరం లేదు...మాకు చూడాలనిపించినప్పుడు యిలా వచ్చిపోతూండవచ్చు. మాకు మార్పు కావాలనుకొన్నప్పుడు, మనవలని, మనవరాళ్ళని చూడాలనిపించినప్పుడు వస్తూ వుంటాం....! ఈ రకంగానే సంబంధ బాంధవ్యాలు బాగా వుంటాయని నా నమ్మకం!"

తండ్రి అంతలా నొక్కి చెబుతున్నప్పుడు, గట్టిగా నిర్ణయించుకున్నప్పుడు యింక చేసేదేమీ లేదనిపించింది రాఘవకి. యిప్పట్లో వాళ్ళు తన దగ్గరకి రారని తేలిపోయింది. పోనీ, డబ్బయినా అనుకున్నంతగా యిస్తారేమోననుకుంటే అదీలేదు. యాభయివేలు ఏమూలకి. యింట్లో ఒక గది కట్టడానికి కూడా చాలదు. ఆ సంగతేదో కూడా యివ్వడడగకపోతే, అదికూడా దక్కదు! అనుకున్న రాఘవ,

'మీ యిష్టం నాన్నా! మీరెలా నిర్ణయించుకుంటే అలాగే జరగనీయండి. కాని, నాకున్న సమస్యలు, యిబ్బందులు మీకు తెలును కదా! యింటి స్థలం ఎలాగో నానా తంటాలు పడి కొనుకున్నాను. మీరు ఒక రెండు లక్షలయినా నాకు ఇస్తే, ఎలాగో ఆ స్థలంలో యిల్లు కట్టడం మొదలెట్టాలని అనుకున్నాను. కాని, మీరేమో యాభయివేలు మాత్రం....!' అంటూ తండ్రి ముఖంలోకి చూస్తూ ఆగిపోయాడు.

ఇంతలో లావణ్య కాఫీలు తెచ్చి, అన్నగార్లిద్దరికీ, తండ్రికి యిచ్చింది. పావనరావుగారు కాఫీ అందుకుని ఒక గుక్క త్రాగి, అర్థమయింది రాఘవా! నీ బాధ! కాని, నా ఆలోచనలు నా పద్ధతులు నీకు తెల్సు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఆలోచిస్తూ, చేతులు ముడుచుకూర్చోవడం కంటె, కష్టపడి ఎవరి పనులు వారు చేసుకోవడం మంచిదని ఎప్పుడూ మీకు చెబుతూ వస్తూనే వున్నాను...! ఒక్క క్షణం ఆగి మిగిలిన కాఫీ త్రాగడం పూర్తిచేసి కప్పు కింద పెట్టేసి మరల అన్నారు.

"మా నాన్న నాకు ఆస్థిపాస్థులు అంటూ ఏమీ యివ్వలేదు. ఆ విషయం మీకు ఎన్నోసార్లు చెప్పాను. నాకు జన్మనిచ్చ, పెంచి పెద్దచేసి చదువు సంధ్యలు చెప్పించి...నా కాళ్ళమీద నేను నిలబడే స్థితిని, ఆత్మస్థైర్యాన్ని యిచ్చారు తప్పించి, ఆస్తులు సంపాదించి నాకు యివ్వలేదు. నా తెలివితేటలతో నాస్వశక్తితో ఈనాడు ఈ స్థితికి రాగలిగాను. మీకు జన్మనిచ్చి, మీకు ఏలోపం జరగకుండా పెంచి పెద్దచేసి, చదువులు చెప్పించి, మీకాళ్ళమీద మీరు నిలబడేలా చేసాను. పెళ్ళిళ్ళు చేసాను. అంటే, కన్నందుకు తండ్రిగా నా బాధ్యత నేను సరిగా నిర్వర్తించాననే అనుకుంటున్నాను. యింకా రిటైరయినాక వచ్చిన దానిలో కూడా మీకందరికి పంచాను. ఎందుకూ? తండ్రిగా నా సంతోషం కొద్దీ. అంతేగాని, నా దగ్గరున్నదంతా మీకిచ్చేసి, చివరికి నా చేతులు మీ ముందు జాపలేను!" అంటూ ఆగారాయన.

తండ్రి అలాగే చెబుతాడని ఆశించిన రాఘవ, ఆశచావక అడిగాడు. ఆయన మాటలకు మనసు ఉక్రోషంతో నిండింది. అయినా అణుచుకుంటూ, మీరు అలా అంటే ఎలా నాన్నా! మేము మిమ్మల్ని తప్ప ఎవరినడగగలం? అన్నాడు.

"నిజమే! రాఘవా! కాని, మీరు అడగకుండానే మీకెంత చేసాను. చేసాను అంటే అదేదో మెహర్బానీ కాదు. తండ్రిగా నా బాధ్యత నేను తీర్చుకున్నాను. ఏ మనిషికయినా చెట్టెక్కడానికి ఒక కొమ్మని అందించగలరు గాని, వెనుకే కూర్చుని చెట్టంతా ఎక్కించలేరు ఎవరూ! భగవంతుడు శరీరంలోని అన్ని భాగాలతో పాటు బుద్ధిని కూడా చక్కగా ఇచ్చినందుకు, వాటిని వినియోగించుకొని, ఎవరికి కావాల్సింది వారు సాధించి, సంపాదించుకోవడంలోనే ఆనందం వుంది. అప్పుడే, అలా కష్టించి కావాల్సినది పొందినప్పుడే దాని విలువ, ఆ



పునఃప్రవేశం

80వ దశకం తొలి రోజుల్లో 'లవ్ స్టోరీ' సినిమాతో లవర్ బోయ్‌గా పేరుపొందిన కుమార్ గౌరవ్ తరువాత సినిమాలు ఫ్లాపవ్వడంతో తెరమరుగయ్యాడు. కొన్నాళ్ళకు మ్యూజిక్ వీడియో కంపెనీ ప్రారంభించి విజయం సాధించాడు. ఇప్పుడు తనే నిర్మాతగా, తన బావ సంజయ్‌దత్ హీరోగా ఒక సినిమా తీయనున్నాడు.


ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Delhi - Shimla - Kulu - Manali - Chandigarh - Delhi | Every Friday | 2,000/- |
| 2. | Delhi - Agra - Jaipur - Delhi (Golden Triangle Tour) | Mon/Wed/Fri (Non-AC) (AC) | 600/- 800/- |
| 3. | Delhi - Jaipur - Ajmer - Pushkar - Fatehpur Sikri-Agra - Mathura - Brindavan - Delhi | Every Monday (Non-AC) (AC) | 800/- 1,000/- |
| 4. | Delhi - Mussorie - Haridwar - Rishikesh - Delhi | Tue/Fri | 500/- |

Fare includes Dormitory accommodation, transport and guide services. We are running, approved LTC tours for Central Government employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi office. LUCKY WINNERS TRAVELLING IN OUR BUSES WILL RECEIVE PRIZES AND MADRAS - SINGAPORE - MADRAS AIR TICKET. Contact our offices at Bangalore Ph : 2262633, Madras Ph : 564864, Hyderabad Ph : 223658, Visakhapatnam Ph: 545565, Bombay Ph. 2624560 for advance reservations. మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన గోంగూర, ఆవకాయ పచ్చళ్ళతో తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి / సుప్రభాత్ రెస్టారెంట్లలో లభించును.

HOTEL SOUTHERN/SOUTHERN TRAVELS (P) LTD.

(Recognised by Department of Tourism Govt. of India)

ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ

| | |
|---|---|
| 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 5, Phones : 5782932, 5739508 Fax : 011-5751308, | No. 10, Swarnalok Complex, Near Apsara Theatre, Eluru Road, Governorpet, Vijayawada - 520 002. Phones : 572227 & 576624 |

మహాభారతం
మానవ జీవనకోణాల్ని
సమగ్రంగా ఆవిష్కరించిన
విస్తృత గ్రంథం
ఆ గ్రంథంలో ఎన్నో చిన్న
కథలున్నాయి...
ఆధునిక జీవితానికి అవసరమైన
బోధనలున్నాయి...
ఆ బోధనల సారాంశాన్ని మళ్ళీ
కథలుగా...



'వందే భారతం' లో

ప్రయాగ
రామకృష్ణ
చెప్తున్నారు

ప్రారంభం వచ్చే సంచికలో!


కష్టంలోని ఆనందం తెల్సి వస్తాయి రాఘవా! మనిషికి ఎవరేని ఊరికె ఎంతిస్తే మాత్రం సంతృప్తి వుంటుంది చెప్పు! లక్ష యిస్తే యింకో లక్ష యివ్వ కూడదా? అని అనుకుంటారు! పది లక్షలిస్తే, ఒక కోటి యివ్వవచ్చు కదా అనుకుంటారు. అది మనిషి స్వభావం. .."

"అయితే యిప్పుడు మీరు చెప్పేది ఏమిటి? మాకు మీరు డబ్బు యివ్వనంటారు. అంతేగా?" శ్రీపాదు సూటిగా అడిగాడు. ఆ అడగడంలో రవ్వంత కోపం తొంగి చూసింది.

"నా నిర్ణయాలు, నా మాటలు మీకూ కష్టం కలిగిస్తున్నాయని, కోపం తెప్పిస్తున్నాయని తెల్సు శ్రీపాదూ! కాని, అంత్య నిష్ఠూరం కంటె ఆది నిష్ఠూరమే మంచిది. యిప్పుడు నేనిలా చెబుతున్నా మా తదనంతరం యివన్నీ ఎవరికి? మీకే కదా! తల్లితండ్రులకున్న బలహీనతే అది అని మొదటే చెప్పాను కదా! ఎంత సంపాదించినా, ఏం సంపాదించినా కన్న పిల్లలకివ్వడానికే. కాకపోతే, నేను అంతా ముందే యివ్వడం కంటె, నా తదనంతరం మీకు చెందేలా చేయాలని అనుకున్నానంటే! అంటూ ఆగిపోయారు.

శ్రీపాదు, రాఘవ యింకేమీ మాట్లాడలేకపోయారు. కాని, మనసులో రేగిన అసంతృప్తిని మాత్రం ఆ ముఖాలు దాచలేకపోయాయి. నెమ్మదిగా లేచి వెళ్ళిపోయారు అక్కడనుంచి

మరుసటిరోజు వారు ప్రయాణమై వెళ్ళిపోతుంటె, చెరొక యాభయి వేలకి డ్రాఫ్టులు రాసి యిచ్చారు పావనరావుగారు. కాదంటె, సందేహం లేకుండా తండ్రి అదికూడా యివ్వడనే ఉద్దేశ్యంతో, మారు మాట్లాడకుండా తీసుకున్నారు శ్రీదా, రాఘవ కూడా.

ఆ రాత్రి పడుకోబోయే ముందు సత్యవతి అంది. పిల్లలిద్దరూ, మీ నిర్ణయం, మీ మాటలు విని మనసు చిన్నబుచ్చుకున్నట్లున్నారు! మీరు అంత ఖరాఖండిగా .మాట్లాడకుండా వుండవలసింది!

"ఏం! వాళ్ళు నీ దగ్గర ఏమన్నా అన్నారా?" పావనరావుగారు పక్కకి ఒత్తిగిలి పడుకుంటూ అడిగారు.

"అనడం కాదు. ఆవేదన పడ్డారు. పిల్లలకి తల్లితండ్రులు కాకపోతే, బయటి వాళ్ళు, ఎవరొచ్చి చేస్తారు? మేము మాత్రం ఎవరినడుగుతాం! అంటూ బాధపడ్డారు. వాళ్ళని అలా కష్టపెట్టి మనం మాత్రం బావునేదేముంది? మీ నిర్ణయం మార్చుకోవచ్చునేమో మరొక్కసారి ఆలోచించండి!"

"సత్యవతీ! అంతావిని మళ్ళీ మొదటికొస్తావేమిటి! మొదటినుంచీ అంతా నీకు చెప్పే, ఈ నిర్ణయం తీసుకున్నాను. పిల్లలు బాధపడతారంటావా? వాళ్ళ బాధలేమిటో నాకు తెల్సు. నా దగ్గరున్నదంతా వాళ్ళ చేతుల్లో పెట్టేయలేదని వాళ్ళబాధ. అలాచేసామంటే. ఆ తర్వాత మన జీవితాలు ఏరకంగా వుంటాయో నీకూ తెల్సు. నాకు తెల్సు. చూస్తూనే వున్నాంగా మనచుట్టూ వున్నవాళ్ళ జీవితాలు! అందుకేగా, మనమీనిర్ణయానికొచ్చింది! భార్యని అనునయిస్తున్నట్లుగా అన్నారు.

"అవుననుకోండి! యిప్పుడున్న ఓపిక యింకో పదేళ్ళు పోయాక వుంటుందా మనకి! అప్పుడయినా మనం వెళ్ళి వాళ్ళ దగ్గర వుండి కాలం గడుపుకోవలసిన అవసరం వుందంటారా? వాళ్ళ అవసరానికి మనం కాదన్నప్పుడు, మన అవసరంకి వాళ్ళు మాత్రం ముందుకు వస్తారా? ఆ రోజున వాళ్ళు కాదు పొమ్మంటే ఏమైపోతాం!"

"ఏమీ అవము సత్యవతీ! నేను దానికీ ఆలోచించుకొనే వున్నాను. వాళ్ళు కాదన్న రోజున మనమూ వెళ్ళం వాళ్ళ ఇంటికి. ఎంత పిల్లలయితే మాత్రం వాళ్ళని డిమాండ్ చేయడమేమిటి? ఈ రోజుల్లో చిన్నపిల్లలని చూసుకోవడానికి ప్రతి వీధిలోనూ క్రెష్‌లున్నట్లే, ఏదారిలేని వృద్ధులను చూసుకోడానికి ఆశ్రమాలు వెలుస్తున్నాయి. మన వంట్లో శక్తి తగ్గి, మన పనులు మనం చేసుకోలేని రోజున, మన పిల్లలు మనని కాదన్న రోజున అటువంటి ఆశ్రమంలో చేరిపోదాం. మన చేతిలో మిగిలిన సొమ్ము ఆశ్రమ అధికారులకే అప్పజెబితే మన జీవితాలు వెళ్ళిపోతాయి, సత్యవతీ! అందువల్ల దానిగురించి చింత నాకనవసరం. బాంధవ్యాలు పెంచుకోవడం వల్ల మిగిలేది దుఃఖమే. చెప్పు, నేను చేసింది న్యాయం కాదంటావా? యిప్పుడే మనం అనుకున్నదంతా మర్చిపోదాం. పిల్లల దగ్గరకి వెళ్ళిపోదాం. కాని, ఆ తర్వాత వచ్చే పరిణామాలకు మాత్రం నన్ను బాధ్యుడని చేయకు...!

సత్యవతి మాట్లాడలేకపోయింది. భర్త మాటలకు, నిర్ణయాలకు ఎదురుచెప్పే అలవాటు పెళ్ళయిన ఈ నలభయి ఏళ్ళలోనూ లేదు. యిప్పుడూ అంతే!

---

టి.వి. న్యూస్ రీడర్ పోస్ట్ కోసం ఇంటర్వ్యూకి వచ్చిన అమ్మాయిని ప్రశ్నించాడు ఇంటర్వ్యూ అధికారి.

నీ పేరేమిటి?

గీత... క్షమించండి... గీతాలక్ష్మి అని చెప్పింది. ఆమె తడబడుతూ.

యూ ఆర్ సెలెక్టెడ్ అన్నాడా అధికారి సంతోషంగా.

—కాట్రగడ్డ వెంకట్రావు.